REGD. NO. A. 40 | విడి ప్రతి 0-20 న. పై | శుక్రవారం 1-4-60

# జమీన్‌రైతు

సంస్థాపకులు : నెల్లూరు వెంకట్రామా నాయుడు

సంపుటి 32 * సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి * సంచిక 14

## 'నాకీ మంత్రిత్వం గిట్టేట్టులేదు!'

### నెల్లూరు సభలో మంత్రి శ్రీ ఏ. సి. వ్యంగ్యభాషణ

జిల్లాకు ఎన్నోపనులు చేస్తామనే ఆశతో పోయాను. కాని ఏమీచేయలేక పోతాననే అభిప్రాయం కలుగుతున్నది. మంత్రివర్గ సమావేశంలో జిల్లావిషయంలో ఏదైనా వాదిస్తే, నువ్విప్పుడు నెల్లూరుజిల్లావాడివికాదు—రాష్ట్రానికంతా సంబంధించిన వాడివి—అడుగుటకు, ఆందోళనజేయుటకు శాసనసభ్యులున్నారు— ఇది సిఫసి కాదు అని మంత్రివర్గ మిత్రులు హెచ్చరిస్తున్నారు. మంత్రిగాకంటే, శాసన సభ్యుడుగానే కొన్నిపనులు జేసే అవకాశముండినది. న్యాయంగాని, కాకపోనీ చేయవలసిందేనని పట్టుబట్టి, సాధించుకుంటుండినాను.

"విశ్రాంతి అనేది బొత్తుగా దొరకడంలేదు. పగలు ఆఫీసుపని జరగడం లేదు. నా గురువు స్వర్గీయ కళా వెంకట్రావుగారి సూత్రాన్ని అమలుజరపడం నాకు

—కొరవ 2 వ పేజీలో

# 'మీబీళ్లు మీకుండాలంటే ఆందోళనచేయండి!'

# 'భూపరిమితుల విషయంలోగూడా మీ వైఖరి వెల్లడికావాలె'

—o—

## 'నిద్రావస్థలోవున్న' రైతులకు, రైతు ప్రతినిధులకు రివిన్యూమంత్రి శ్రీ రంగారెడ్డి మేల్కొల్పు!

"మేతలేకుంటే పశుగణాభివృద్ధిలేదు. మేతకు బీళ్లు అవసరం. కాని వీటి విషయంలో ఎవ్వరూ శ్రద్ధవహించడంలేదు. అందరూ నిద్రావస్థలో వున్నారు. శాసన సభ్యులలో నూటికి 90 మంది పశువులంటే, వ్యవసాయమంటే తెలిసినవారే. కాని వారందరు గూడా మౌనం వహించివున్నారు. పశువులబీళ్లు మినహాయించగూడదని, భూకమతాలు గూడా తగ్గించివేయాలనే వారి ఆందోళనే కనబడుతున్నది. ఇందులో కమ్యూనిస్టులే గాకుండా, అభ్యుదయ వాదులమని చెప్పుకొనే కాంగ్రెస్‌వారుగూడా వున్నారు. ప్రభుత్వం ప్రజాభిప్రాయాన్ననుసరించి నడచుకొనవలసి వుంటుంది. పశువులబీళ్లు వుండాలని చెప్పేవారు తమ అభిప్రాయాన్ని ఏ పత్రికలో వ్రాసినట్లు కనబడదు. మీకు పశువులబీళ్లు అవసరముంటే మీ అభిప్రాయాన్ని పత్రికలద్వారా, సభలద్వారా స్పష్టంగా గట్టిగా తెల్పండి. లేకుంటే ప్రస్తుతం వినిపిస్తున్న అభిప్రాయాన్నిబట్టే ప్రభుత్వం చట్టం చేయవలసి వుంటుంది." — ఉప ముఖ్యమంత్రి, రివిన్యూ శాఖామాత్యులైన శ్రీ కొండా వెంకటరంగారెడ్డిగారు, 29 తేదీ సాయంకాలం, నెల్లూరు తాలూకా చినచెరుకూరు గ్రామంలో జరిగిన ఒక సభకు అధ్యక్షతవహిస్తూ, రైతులకు సలహాయిచ్చారు. పశువుల బీళ్ల సమస్య అన్ని జిల్లాలవారికంటే నెల్లూరుజిల్లా వారికే ముఖ్యమైనదని, అందువల్ల వారే ఎక్కువ ఆందోళన చేయవలసి వుంటుందనిగూడా శ్రీ రంగారెడ్డిగారు ఉద్ఘాటించారు.

భూకమతాలకు సంబంధించిగూడా ఎంత కుటుంబానికి ఎంత కమతం వుండవలసింది తమ అభిప్రాయలను ప్రభుత్వానికి సూచించవలసిందిగా శ్రీ రంగారెడ్డిగారు నెల్లూరు రైతాంగాన్ని కోరారు. తాను మంత్రిగా యీ విషయాలను చెప్పుతంలేదని, రైతుగా, రైతు శ్రేయోభిలాషిగా సలహా యిస్తున్నానని శ్రీ రంగారెడ్డిగారన్నారు.

నెల్లూరుజిల్లాలో ప్రప్రథమ కృత్రిమ పశు పిండోత్పత్తి కేంద్ర (కీలక కేంద్రం) మును ఆదర్శగ్రామమైన చినచెరుకూరులో ప్రారంభిస్తూ, పరిశ్రమలమంత్రి శ్రీ ఏ. సి. సుబ్బారెడ్డిగారు, నెల్లూరుజిల్లా సముద్రతీర ప్రాంతంలో పశువులమేతకు తప్ప మరిదేనికీ పనికిరాని బీళ్ళు వున్నవని, వాటికిగూడా భూగరిష్ఠ పరిమితినూత్రం వర్తింపజేస్తే పశువులకు మేత సౌకర్యముండదని, యీ సమస్య నెల్లూరుజిల్లాకు ప్రత్యేకమని, వీటి విషయములో సానుభూతి పూర్వకంగా వ్యవహరించవలసిందని, వీటిని భూ పరిమితుల చట్టం నుండి మినహాయించ వలసిందిగా రివిన్యూ మంత్రిగారిని కోరుతూ, రైతులు రంగారెడ్డిగారినుండి యీ విషయమై వినదలచినారని చెప్పగా, అధ్యక్షత వహించిన రంగారెడ్డిగారు తమ అంత్యోపన్యాసములో పై విధముగా నొక్కిచెప్పారు.

రంగారెడ్డిగారు తన వుపన్యాసాన్ని కొనసాగిస్తూ, తెలంగాణా ప్రాంతంలో 100 ఎకరాలకు 10 ఎకరాలు పశువులబీడు (గైరాన్) క్రింద విడువవలెనని వున్నదని, కాంగ్రెస్‌లో అభివృద్ధి కాముకులమని చెప్పుకొనేవారు, కమ్యూనిస్టులు యీ ఎకరాలుగూడా వుండగూడదంటున్నారని; కమ్యూనిస్టునాయకులు పుచ్చలపల్లి సుందరయ్య, రావి నారాయణరెడ్డిగారలు తనతో మూడుగంటలసేపు వీటి విషయమై చర్చించారని, యీ గైరాన్‌లను గూడా తీసివేసి పేదలకు పంచవలసిందిగా వారు కోరారని, మనుషులకు తిండిలేకుంటే పశువులకు భూములేమిటి అని వారు వాదించారని శ్రీ రంగారెడ్డిగారు వెల్లడించారు.

దేశంలో వీరి ప్రచారమే ఎక్కువగా వున్నదని, ఐహాంతవాభిప్రాయమే[illegible] దానినే ప్రభుత్వం చేయవలసివుంటుందని, ప్రస్తుతం వున్న అభిప్రాయమే ప్రజాభిప్రాయం క్రింద తీసుకొనేట్లయితే భూకమతాలు తగ్గిపోతవని, పశువులబీళ్ళు లేకుండాపోతవని; కాని ప్రజలలో గాని, ప్రజాప్రతినిధులలో గాని నూటికి 90 మంది రైతులని, రైతు అభిమానులని, కాని వీరు నిద్రావస్థలో వున్నారని, మౌనం వహించివున్నారని, వీరు తమ అభిప్రాయాన్ని స్పష్టంగా, గట్టిగా తెల్పకుంటే, తనకు ఎంతసానుభూతివున్నదీ లాభం లేదని శ్రీ రంగా రెడ్డిగారన్నారు.

పశువులబీళ్లులేకుంటే, పశుగణాభివృద్ధికి దాక్కొస్తు, కృత్రిమ పిండోత్పత్తి కేంద్రాలు నిరుపయోగమన్నారు.

గరిష్ఠపరిమితుల నిర్ణయంలో ప్రభుత్వ వుద్దేశ్యం రైతులవద్ద లాక్కోవాలని, యితరులకివ్వడంగాదని, వుత్పత్తి పెంచడమే వుద్దేశ్యమని; కాని భూమిలేకున్న ప్రజల దరిద్రాన్ని నివారించాలని శ్రీ రంగారెడ్డిగారు తెలిపారు.



తెలంగాణాలో భూసంస్కరణలచట్టం జరిగినప్పుడు, ఆ కమిటీలో తాను తప్ప వ్యవసాయమంటే తెలిసినవారులేరని, శేటిష్టానింగ కమిటీలోగూడా అంతేనని, ఏ చట్టమైనా ప్రజల నిర్ణయానుగుణంగా జరిగినప్పుడే అమలు జరుగుతుందని, లేకుంటే సాధ్యంగాదని శ్రీ రంగారెడ్డిగారు స్పష్టం చేశారు.

ప్రస్తుతం గరిష్ఠపరిమితి పెంచినందువల్ల తెలంగాణావారికి కలిగబోయేలాభమేమీ వుండదని, అది ఆంధ్రజిల్లాలకే లాభించగలదని, బిల్లు తయారుగా వున్నదని, దానిమీద పార్టీలో చర్చగూడా జరిగిందని, గరిష్ఠపరిమితిగా నిర్ణయింపబడేభూమిలో మూడవవంతు పశువులబీడుగా వదలిపెడితేరాలని చెప్పుమంది ఆంధ్రశాసనసభ్యులు (కాంగ్రెసు సభ్యులుగూడా) అభిప్రాయంలో వున్నారని; కావున భూకమతం ఒక కుటుంబానికి ఎంత వుండాలనేది, పశువుల బీళ్ళ విషయం బాగ్రత్తగా పరిశీలించి, మీ అభిప్రాయాన్ని గట్టిగా తెల్పండి అని రంగారెడ్డిగారు కోరారు. "పశువులబీళ్ళ విషయంలోగాని, భూకమతాల విషయంలోగూడా మీ ఆందోళన లేదు. ఎక్కడా ఏ పత్రికలో వ్రాసినట్లు కనబడదు. మీ బీళ్ళువుండాలంటే, మీ కమతాలుండాలంటే, వాటికోసం మీరు ఆందోళన

—కొరవ 2 వ పేజీలో

రామవరపు శంకరయ్య & సన్స్

CLOTH MERCHANTS

ట్రంకురోడ్డు (టెలిఫోను : 138) నెల్లూరు

RATES ARE FIXED PLEASE

